
రేగోడ్(మెదక్): జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ బాల్‌లక్ష్మి


క్యాంపు కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి


కొల్చారంలోని యువజన సంఘం ఆధ్వర్యంలో ..

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, యువకులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.


నర్సాపూర్‌లో కోర్టు ఎదుట జెండా ఎగురవేస్తున్న జడ్జి అనిత


వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి–మాసాయిపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద..


టేక్మాల్ ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు


హవేళిఘణాపూర్(మెదక్): జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


తూప్రాన్ ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి


కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద..


నర్సాపూర్‌లో ..


కౌడిపల్లి ఎంపీడీఓ కార్యాలయంవద్ద..


జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి


పాపన్నపేట(మెదక్): అమరవీరుల అలంకరణలో చిన్నారులు


శివ్వంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ..


పాపన్నపేట(మెదక్): జెండా ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ


చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయంలో..


నిజాంపేట(మెదక్): చల్మెడ గ్రామంలో..


చేగుంట ఎంపీడీఓ కార్యాలయం వద్ద ..


పెద్దశంకరంపేటలో ..


టేక్మాల్‌లో ..


చిలప్‌చెడ్(నర్సాపూర్): జెండా ఆవిష్కరణ


రామాయంపేటలో ..


అల్లాదుర్గంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ

క్లుప్తంగా

వ్యాసరచనలో మోడల్ స్కూల్‌కు ఫస్ట్‌ప్రైజ్


ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న శ్రీజ

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థి శ్రీజ వ్యాసరచన పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి మొదటి బహుమతిని పొందినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. ఇందులో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన శ్రీజకు జిల్లా జడ్జి లక్ష్మీశారద బహుమతితో పాటూ ప్రశంసాపత్రాన్ని అందించారు.

ఉత్తమ తహసీల్దార్‌గా జ్ఞానజ్యోతి


తహసీల్దార్ జ్ఞానజ్యోతికి ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండల కేంద్రంలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న జ్ఞానజ్యోతి తూప్రాన్ డివిజన్ పరిధిలో ఉత్తమ తహసీల్దార్ అవార్డును అందుకున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మెదక్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్ ఉత్తమ తహసీల్దార్‌గా ఆమెకు ప్రశంసాపత్రంతో పాటు అవార్డు అందజేశారు. మాజీ ప్రజాప్రతినిధులు తహసీల్దార్‌ను సత్కరించారు.

సైనికుల సేవలు మరువలేనివి


మాజీ సైనికుడు ప్రసాద్‌ను సన్మానిస్తున్న టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్, గ్రామస్తులు

పెద్దశంకరంపేట(మెదక్): భారతదేశానికి సైనికులు చేస్తున్న సేవలు మరువలేనివని టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేటలో ఇటీవల పదవీ విరమణ చేసి, గ్రామానికి వచ్చిన సైనికుడు ర్యాకల ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. పేద కుటుంబంలో జన్మించి దేశానికి ఆయన అందించిన సేవలు ఎంతో గొప్పవన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు జవాన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు జనార్దన్, పేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుగౌడ్, హెచ్‌ఎం సుమంగళ, నాయకులు జహంగీర్, సత్యం, మాజీ సర్పంచ్ అనంతరావు, విజయరావు, శంకరయ్య, శ్రీశైలం, సాయిరెడ్డి, సంగమేశ్వర్, సతీష్, సుదర్శన్, శ్రీకాంత్, మధు, ప్రవీణ్, విష్ణు, సుధాకర్‌లక్ష్మి, స్వప్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్ ఉన్నారు.

ఉత్తమ ప్రత్యేకాధికారిగా ఏఓ రాంప్రసాద్


కేశవరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఏఓ

టేక్మాల్(మెదక్): మండల కోరంపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ ఉత్తమ ప్రత్యేకాధికారిగా బహుమతిని అందుకున్నారు. గురువారం మెదక్‌లో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు చేతుల మీదుగా బహుమతితో పాటూ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఓను కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందరాజు అభినందించారు.

విద్యార్థులకు ప్రోత్సాహం


విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రం అందిస్తున్న డాక్టర్ వెంకట్‌రెడ్డి

నర్సాపూర్: మండలంలోని గోమారం గ్రామానికి చెందిన న్యాయవాది నవేరా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెంకట్‌రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రశంసా పత్రాలు, నగదు అందిస్తున్నారు. గురువారం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన గోమారంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.రెండు వేలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సామూహిక భోజనాలు

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్‌లో గురువారం సామూహిక భోజనం, ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాలనీవాసులు ఏర్పాటు చేసిన సామూహిక భోజన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ప్రారంభించారు.

దానాల్లో రక్తదానం చాలా గొప్పది

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి


రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి


శివ్వంపేటలో లక్ష్మారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

నర్సాపూర్: అన్ని దానాల కన్న రక్తదానం చాలా గొప్పది అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. తన భర్త వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గురువారం లయన్స్‌క్లబ్ ఆవరణలోని ఆయన విగ్రహానికి తన కుటుంబ సభ్యులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులతో ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చాముండేశ్వరీ ఫంక్షన్ హాల్‌లో లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా సునీతారెడ్డి పాల్గొని రక్తం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్‌టీఆర్ ట్రస్టు ద్వారా రక్తం సేకరించగా, 215 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సునీతారెడ్డి కుటుంబ సభ్యులు శ్రీనాథ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, లయన్స్ ప్రతినిధులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు దేవేందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, చంద్రాగౌడ్, గోపి, శివకుమార్, నయిమోద్దీన్, మన్సూర్, బబియానాయక్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

శివ్వంపేట(నర్సాపూర్): దివంగత వాకిటి లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ హరికృష్ణ అన్నారు. లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా శివ్వంపేట ఎంపీపీ కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాదగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, లాయక్, మహేందర్‌రెడ్డి, విరేష్, ఆంజనేయులు, లక్ష్మీనర్సయ్య, యాదిరెడ్డి, దశరథ్, నర్సయ్య, గోవింద్, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఉత్తమ ఏపీఓగా సుధాకర్**



అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం ఈజీఎస్ ఏపీఓ సుధాకర్ జిల్లా ఉత్తమ ఏపీఓగా ఎంపికయ్యారు. గురువారం కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఓను ఎంపీడీఓ శంకర్, ఈజీఎస్ సిబ్బంది అభినందించారు.

◆ **ప్రతిభా వంతులకు మెడల్స్**

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని పొడిచన్‌పల్లి ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, పూర్వ విద్యార్థులు నగదు బహుమతి, సిల్వర్ మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేందర్, గోవర్ధన్, హెచ్‌ఎం ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

◆ **విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు చదువులు, క్రీడాలలో పోటీతత్వం ఉండాలని కాంగ్రెస్ నాయకుడు, సోమక్కపేట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని చిటుకల్ శివారులోని కేజీబీవీలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు తన తల్లి పట్లోళ్ల సుశీల జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో చిట్కుల్ మాజీ సర్పంచ్ భూమయ్య, మాజీ ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **పెన్నులు, మిఠాయిల పంపిణీ**

నర్సాపూర్: పట్టణంలోని రెండో వార్డు కౌన్సిలర్ లత తమ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పలకలు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణానికి చెందిన వ్యాపారి మహేందర్‌గౌడ్ పట్టణంలోని నాల్గవ వార్డులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు, పెన్నులు, పెన్సిల్లు అందచేశారు.

◆ **పండుగకు దూరంగా ఆర్డీవో కార్యాలయం**

రామాయంపేట(మెదక్): పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం జెండా పండుగకు దూరంగా ఉంది. కార్యాలయం ఎదుట జెండా ఎగురవేయలేదు సరికదా కనీసం కార్యాలయాన్ని, పరిసరాలను శుభ్రం చేయలేదు. మెదక్ ఆర్డీవో ఇన్‌చార్జిగా ఉన్నారు. ఈ కార్యాలయాన్ని ఆనుకునే ఉన్న పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు. ఈ విషయమై రెవెన్యూ శాఖవారిని సంప్రదించగా, రామాయంపేటలో ఇంకా అధికారికంగా ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కాకపోవడంతోనే జెండా ఎగురవేయలేదన్నారు.

◆ **పాఠశాల అభివృద్ధికి విరాళం**

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు తమ వంతుగా మాజీ సర్పంచ్ స్వతంత్రకుమార్‌గౌడ్ రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. గురువారం అలాగే తాజామాజీ సర్పంచ్ రాజిరెడ్డి రూ. 10 వేల నగదును హెచ్‌ఎంకు అందించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు బహుమతులను మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్ సహకారంతో అందించినట్లు హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీమాన్‌రెడ్డి, జీవన్, బీజేపీ మండలాధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

◆ **బహుమతుల అందజేత**

మనోహరాబాద్(తూప్రాన్): మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఎస్ అగర్వాల్ ఫౌండేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో నిర్వహించిన ఉత్సవాల్లో ఎస్ఐ సుభాష్‌గౌడ్ పాల్గొని జెండా ఎగురవేశారు. అదేవిధంగా సీఎస్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో రంగాయిపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో క్రీడాపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

◆ **మంటలు చెలరేగి రైతుకు గాయాలు**

రామాయంపేట(మెదక్): పైప్‌లైన్ జాయింట్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి, ఒక గిరిజన రైతు గాయపడ్డ సంఘటన గురువారం మండలంలోని కిషన్ తండాలో జరిగింది. తండాకు చెందిన మోహన్‌నాయక్ అనే రైతు తన పంటచేనులో పైపులను అతికిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న పెట్రోల్‌కు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. దీనితో అతని శరీరం కొంతమేర కాలింది. చికిత్స కోసం రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

◆ **గుర్తింపు కార్డుల పంపిణీ**

నర్సాపూర్ రూరల్: మండలంలోని నాగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ యువ నాయకులు యూత్‌కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొర్పోల్ శివకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం గుర్తింపు కార్డులు, టై, బెల్టులు పంపిణీ చేశారు.